janodaya

# జనోదయ

RNI No - APTEL/2022/81596

కరీంనగర్ ఆదివారం 01.03.2026 సంపుటి : 03 సంచిక : 85 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Sunday 01.03.2026 Volume: 03 Issue 85 Pages 08 Cost 5/-

తెలుగు దినపత్రిక

## 6 నుంచి 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'

### ప్రభుత్వ కార్యదర్శుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** ఈనెల 6 నుంచి జూన్ 19 వరకు 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. శనివారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్య దర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమ లోగోను తయారుచేస్తున్నట్టు చెప్పారు. పారిశ్రామికీకరణలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

## అన్నదాతకు భరోసా ఏదీ?



- యాసంగి సీజన్ ముగిస్తున్నా అందని పెట్టుబడి సాయం
- ఎన్నికల పేరుతో కాలయాపన జమకాని భరోసా నిధులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** యాసంగి సీజన్ ముగుస్తున్నప్పటికీ అన్నదాతలకు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం నేటికీ అందలేదు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికల కోడ్ అమలులో ఉందంటూ రైతు భరోసా నిధులను నిలిపివేసింది. ఎన్నికలు ముగిసి 15 రోజులు కావస్తున్నప్పటికీ సాయం ఊసే ఎత్తడంలేదు. వ్యవసాయాన్ని బలోపేతం చేయాల్సిన సర్కారు రైతులకు పెట్టుబడి సాయం అందించకపోగా.. యూరియా కూడా అందుబాటులో లేకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పెట్టుబడి సాయంలో ఏటా కోతలు విధించడమే కాకుండా సాగు చేసిన భూమికే పెట్టుబడి సాయం ఇస్తామన్న ప్రభుత్వం ఆ నిధులను కూడా జమచేయడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానకాలం సీజన్‌లోనూ రైతు భరోసాను నాలుగెకరాల వరకు మాత్రమే వేసి సర్కారు చేతులు దులుపుకొన్నదని విమర్శలొస్తున్నాయి. పంటలు చేతికందే సమయంలో కూడా పెట్టుబడి సాయం అందించకపోవడంతో తాము పండించిన పంట అంతా వడ్డీ వ్యాపారులకే చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నదాతలు వాపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎకరాకు రెండు విడతల్లో రూ.15వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిన హామీని పూర్తిగా విస్మరించిదని రైతులు వాపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండు విడతల్లో పంటల సాగు సమయంలోనే సర్కారు రైతు బంధు పథకం కింద ఆర్థిక సాయం అందించేది. ఎంతో ధీమాతో వ్యవసాయం చేసుకునేందుకు వీలుండేది. కాని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సరైన నిధులు విడుదల చేయకపోవడంతో పంటల సాగు విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసిన పరిస్థితి నెలకొన్నది.

## పనిచేయలేకపోతే తప్పుకోండి



- సెలవులో వెళ్లినా అభ్యంతరం లేదు
- లూప్‌లైన్ పోస్టు కావాలంటే పంపిస్తా
- అవసరమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడమూ నాకు తెలుసు
- కొన్ని రాష్ట్రాల్లో బలవంతంగా రిటైర్మెంట్..

ఈనెల 4వ తేదీన బయటపెడతా..

**ఐఎస్‌లకు సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్**

ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడిచిందని, ఎవరి పనితీరు ఎలా ఉందో తన దగ్గర పూర్తి సమాచారం ఉందని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుతిమెత్తగా హెచ్చరించారు. పని చేయలేమని భావించే అధికారులు పక్కకు తప్పుకోవాలని, వీలైతే సెలవులో పోయినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. కీలక బాధ్యతలను నిర్వర్తించలేమని భావించే అధికారులు లూప్‌లైన్ పోస్టు కావాలనుకుంటే అక్కడికే పంపుతామని తేల్చి చెప్పారని తెలిసింది.

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడిచిందని, ఎవరి పనితీరు ఎలా ఉందో తన దగ్గర పూర్తి సమాచారం ఉందని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుతిమెత్తగా హెచ్చరించారు. పని చేయలేమని భావించే అధికారులు పక్కకు తప్పుకోవాలని, వీలైతే సెలవులో పోయినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. కీలక బాధ్యతలను నిర్వర్తించలేమని భావించే అధికారులు లూప్‌లైన్ పోస్టు కావాలనుకుంటే అక్కడికే పంపుతామని తేల్చి చెప్పారని తెలిసింది. ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అవసరమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడం కూడా తనకు తెలుసని వ్యాఖ్యానించారు. "ఎవరు పని చేస్తున్నారు.. ఎవరు పని చేయడం లేదనే సమాచారం నా దగ్గర ఉంది. పని చేయని అధికారుల వ్యక్తిగత వివరాలను 4వ తేదీన జరిగే కలెక్టర్ల సమావేశంలో బయట పెడతాను" అని స్పష్టం చేశారు. ఆరోజు ప్రతి అధికారి పనితీరు ఎలా ఉందో చర్చిస్తానని చెప్పారు. అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ముఖ్యమంత్రి రేవంత్ శనివారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితోపాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంవో అధికారులు, అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గడచిన రెండున్నరేళ్లలో ఇప్పటి వరకు నిర్ణయాలు తీసుకున్నామని, ఇకపై ఫలితాలు చూపించాలని సూచించారు. ప్రతి ఎన్నికలో కావాల్సినంత బలాన్ని ప్రజలు తనకుఇస్తున్నప్పుడు.. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని వారికి మంచి చేయాల్సిన బాధ్యత మనం దరిపైనా ఉందని చెప్పారు. అందుకోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు ప్రభుత్వం వెనకాడబోదని హెచ్చరించినట్లు తెలిసింది. సమావేశమంతా కార్యదర్శుల పనితీరు చుట్టే జరిగిందని సమాచారం. ఐఏఎస్‌లుగా మీరు రిటైరైన తర్వాత కూడా ప్రజలు గుర్తుంచుకునేలా పని చేయాలంటూ సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. సీఎం కావాలన్న తన లక్ష్యాన్ని చేరుకున్న విధంగానే, అధికారులుగా మీరు ఒక లక్ష్యం పెట్టుకుని అది సాకారమయ్యే దిశగా సాగాలని సూచించారని సమా చారం. పనితీరు బాగాలేని ఐఏఎస్‌లను కొన్ని రాష్ట్రాల్లో బలవంతంగా పదవీ విరమణ చేయించారని, తీరు మార్చు కోకపోతే ఆ అంశంపైనా పరిశీలన చేస్తామని చురకలు అంటించినట్టు తెలిసింది. కొన్ని శాఖల పరిధిలో ఆన్‌లైన్ విధానంలో వచ్చిన దరఖాస్తులను దగ్గర పెట్టుకుని, సంబంధిత వ్యక్తులను పిలిపించుకుని మాట్లాడుతున్నారని, అందుకు సంబంధించిన డేటా మొత్తం తన దగ్గరుందని, అవసరమైనప్పుడు ఆ వివరాలు బయటపెడతానని హెచ్చరించారు. కొన్ని శాఖల అధికారుల మధ్య సమన్వయమే ఉండడం లేదని, వారిని సమన్వయం చేయడానికే తనకు సమయంపడుతోందని అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. ఇకపై అలాంటి పరిస్థితులు ఉత్పన్నమవకుండా చూసు కోవాలని సూచించారు.

### ప్రజలకు మరింత చేరువగా పథకాలు

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మార్చి ఆరు నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజులపాటు దీనిని అమలు చేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ కార్యక్ర మాలను విజయవంతం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని, కార్యక్రమం అమలుకు 'ప్రత్యేక లోగో' తయారు చేయాలని నిర్దేశించారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సంబురంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఫైళ్లలో ఉన్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో ఫలితాలుగా మారాలని, పథకాల ప్రయోజనం ప్రత్యక్షంగా ప్రజలకు చేరే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్‌పై చూపిన విశ్వాసాన్ని మాటలతో కాకుండా సుపరిపాలనతో గౌరవించాల్సిన బాధ్యత తనతోపాటు అధికారులందరిపైనా ఉందన్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ


5లో..

రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. శనివారం రాజస్థాన్‌లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా అజ్మీర్‌లో ఆయన ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

- మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే లక్ష్యం
- 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిల్లో మావై రస్ ( హెచ్‌పీవీ) టీకా
- 1.15 కోట్ల మంది బాలి కలను లక్ష్యంగా చేసుకుని.. ఈ వ్యాక్సిన్ టీకాలు

## శారదా పీఠం భూములపై వెనక్కి తగ్గిన సర్కార్

### జలమండలికి కేటాయించిన భూ కేటాయింపులు రద్దు

### సీఎం రేవంత్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** కోకాపేట శారదా పీఠం భూములపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి కేటాయించిన భూ కేటాయింపులు రద్దు చేశారు. ఆ భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణాల తాజాస్థితి తెలియజేయనందుకు.. అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వివరాలు ఇవ్వాలని శారదా పీఠం ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచిం చారు. కోకాపేట భూముల వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయింది. సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.



# పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**



**జనోదయ, హనుమకొండ, ఫిబ్రవరి 28:** పేదలు ఇండ్ల స్థలాల కోసం ఇంకెన్నాళ్లు నిరీక్షించాలని, పేదలు వేసుకున్న ఇండ్లకు ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి కాలనీని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి లతో కలిసి సందర్శించారు. అనంతరం కాలనీ వాసుల సమావేశం సిపిఐ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, పక్కాఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు అవుతున్న ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు, ఇండ్లు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, గ్రామ పెద్దలు మాదసి కల్యాణ్, గాదె రాజన్న, గాదె మొగిలి, కట్కూరి కృష్ణ, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, గుడికందుల శివ, మామునూరి దామోదర్, మాలోత్ మంగ, కోల్గూరి రాధిక, టి. మమత పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎంపీఓ సత్యనారాయణ మృతి

**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 28:**



జిల్లా కేంద్రం మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో శని వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మందమర్రి మండల పంచాయతీ అధికారి (ఎంపిఓ) ములకల సత్యనారాయణ (52) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, విధినిర్వహణ నిమిత్తం మంచి ర్యాల పట్టణంలోని రాంనగర్ లోని ఇంటి నుండి మంద మర్రికి బయలుదేరి వస్తుండగా, శ్రీరాంపూర్ నుండి లక్షే ట్టిపేట్ వైపు వెళ్తున్న లారీ (టిఎస్ 19 టిఏ 4929) అతి వేగంగా వచ్చి, సత్య నారాయణ ప్రయాణిస్తున్న ద్విచక్ర వా హనాన్ని వెనక నుండి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సత్య నారాయణ తీవ్ర గాయాలు పాలై అక్కడికక్కడే మృతి చెం దాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు వచ్చిన ఫిర్యాదు మేర కు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంచిర్యాల పట్టణ ఎస్ఐ తిరుపతి తెలిపారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) ఫిబ్రవరి 28**

గ్రేటర్ వరంగల్ నగరంలోని కాశిబుగ్గ సెంటర్ సిద్దయ్య హోటల్ పరిధిలో శనివారం ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని మేరు సంఘం అధ్యక్షుడు అడుప సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ టైలర్ మిషన్ రూపకర్త పితామహుడు విలియమ్స్ హోంను కొలుచుకుని సుధాకర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడతూ.. టైలర్ వృత్తిపై ఆధారపడ్డ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. ఈ వృత్తిపై ఆధారపడ్డ వారికి కనీసం మూడు వేల రూపాయలు ప్రభుత్వం ప్రకటించాలని, అర్హులైన టైలర్ దర్జీలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఉచిత కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామగిరి మహేష్, రామగిరి బిక్షపతి, అడుప సాంబయ్య, చెన్నయ్య, రవికు మార్, జితేందర్, అడుప రాజు, బుర్రి కృష్ణ, రామగిరి మీనయ్య, సంపత్ కుమార్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# టిడిపి కుటుంబ సభ్యులకు రూ.10లక్షల ప్రమాద బీమా

**ఎమ్మెల్యే కాలవ చేతుల మీదుగా బాధితులకు అందజేత**

**జనోదయ: డి. హీరేహాళ్ ఫిబ్రవరి 28**



పార్టీకి అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసిన కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమాతో ఆదుకుంది. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శనివారం రాయదుర్గంలోని క్యాంప్ కార్యాలయంలో ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రెండు కుటుంబాలకు 10 లక్షల ప్రమాద బీమా అందజేశారు. నియోజకవర్గం పరిధిలోని డి హీరేహాల్ మండలం, ఓబులాపురానికి చెందిన వాసకోటి మంజునాథ్, అదే మండలం కదలూరు గ్రామానికి చెందిన వన్నూరుస్వామిలకు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా పని చేస్తూ మృతి చెందారు. వారి మరణంతో ఆయా కుటుంబాలు మానసికంగా కృంగిపోయాయి. కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రమాద బీమా ఆదుకుంది. మంజునాథ్ భార్య నేత్రావతి, వన్నూరుస్వామి భార్య నిర్మలమ్మల అకౌంట్లకు ప్రమాద బీమా డబ్బులు జమ చేయించారు. పార్టీకి ఎంతో సేవ చేసిన వారు కుటుంబాలు ఆత్మస్థైర్యం తో బలపడే వరకు ఈ మొత్తం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి తలారి గంగాధర, ఓబు ళాపురం రామకృష్ణ, వెంకటేశులు, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే

**జనోదయ : మందమర్రి ఫిబ్రవరి 28:**




పట్టణంలోని విద్యానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠ శాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సివి రామన్ జయంతిని పురస్కరించుకుని సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్ట్ లను ప్రదర్శించగా, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ డే కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు రాజ్ కుమార్, చైర్మన్ స్వాతి, సమైక్య సంఘ ఆర్పీలు అరుణ, జ్యోతి, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 28:** పట్టణం లోని మార్కెట్ ఏరియాలో టైలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ టెంపుల్ ఆవరణలో శనివారం మేరు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యాపార సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, పాస్ ఆంజనేయులు హాజర య్యారు. మేరు సంఘం గౌరవ అధ్యక్షులు రాయబారపు జనార్దన్ ఇటీవల మృతి చెందగా 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతర కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేరు సంఘం ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ దర్జీ బతుకులు దర్జా లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు టైలర్స్ కి, బోటిక్, మిషన్, మగ్గం వర్క్ చేసే వ్యాపారస్తులకు సబ్సిడీపై పనిముట్లను అందించాలని తద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి కలుగుతుందన్నారు. వ్యాపార సంఘం అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ తమ వ్యాపారాలకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పిస్తామ న్నారు. అలాగే టైలర్స్ కి ప్రతి సంవ త్సరం మార్కెట్ వ్యాపార సంఘం ఆధ్వర్యంలో తగిన సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం ఉపాధ్యక్షులు



గట్ల సారంగ పాణి, గంగన్న, రాయబారపు సుజిత్, కీర్తి శ్రీనివాస్, రాయబారపు రజిత, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, శివకుమార్, శ్రీనివాస్, సత్తయ్య, సుధాకర్, రాము, మూర్తి, శం కర్, గౌస్, కొమురయ్య, గోపి, నరేష్, నస్రిన్, షాహీన్, శ్రీనివాస్, సాగర్ లు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయకపోతే పోరాటమే

**-కార్మికులు కష్టం చేస్తే కాంట్రాక్టర్లు కార్మికుల కష్టార్జితం దోచుకోవడం ఇంకెంతకాలం**

**- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యండి యూసుఫ్**

**-తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహా సభలు ఘనంగా ప్రారంభం**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ)**

తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కార్పొరేషన్ విధానం అమలు చేయకపోతే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష పోరాటాలు తప్పవని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ హెచ్చరించారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర నాలుగోవ మహాసభలు వరంగల్ జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాలుగో మహాసభల సందర్భంగా వరంగల్ సీకేఎం ఆసుపత్రి నుండి రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ వందలాదిమంది కార్మికులు ఎర్ర జెండాలు చేతపట్టి ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి కదం తొక్కారు. కార్మిక ర్యాలీలో అగ్ర భాగాన తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల డప్పుల దరువులు మహిళ ఆసుపత్రి కార్మికుల కోలాట నృత్యాలతో వరంగల్ నగరం పుర వీధుల గుండా భారీ ర్యాలీతో ఎరుపెక్కింది. అనంతరం శ్రీరామ కళ్యాణ మండపంలో నాలుగవ రాష్ట్ర మహాసభలు ప్రారంభ సభ జరిగింది. ముందుగా ఏఐటీయూసీ ఎర్ర పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ ఆవిష్కరించగా కార్మిక ఉద్యమంలో అశువులు బాసిన కార్మికో ద్యమ అమరవీరుల స్మారక స్థూపానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాకారులు ఆలపించిన పాటలు కార్మికులను ఎంతగానో ఉత్తేజ పరిచాయి. ఈ సందర్భంగా ఏఐ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు ప్రాణాలకు తెగించి రోగుల మలమూత్రాలు ఎత్తిపోస్తూ. .రేయం భవన్లు కనీస వేతనాలకు నోచుకోకుండా కష్టం చేస్తుంటే కార్మికుల కడుపులు మాత్రం నిండటం లేదని ఏజెన్సీ కాంట్రాక్టర్ల జేబుల్లోకి మాత్రం ప్రభుత్వ సంపద వెళుతూ కార్మికుల కష్టార్జితానికి దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాసుపత్రుల కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేకుండా ఉద్యోగ భద్రతకు నోచుకోకుండా దినదిన గండంగా జీవనం సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎం. నరసింహ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న దివాలా కోరు ఆర్థిక ఉదారవాదం విధానాల ఫలితంగానే కార్మిక వర్గం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ సెక్యూరిటీ పేషెంట్ కర్ సూపర్వైజర్ కార్మికుల జీతభత్యాలు చెల్లింపుల కై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏజెన్సీ విధానం పూర్తిగా లోప భుష్టమైనదని దీని ఆసరాగా చేసుకొని కాంట్రాక్టర్లు అవినీతి అధికారులు లబ్ధి పొందుతున్నారు తప్ప కార్మికులకు మాత్రం ప్రభుత్వాలు తీసుకొచ్చిన జీవోలు ఆదేశాల ప్రకారం మాత్రం వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరాకోరక చెల్లించే వేతనాలు కూడా నెలల తరబడి పెండింగ్లో ఉండడం చేత కార్మికుల కుటుంబం ఇబ్బందుల పాలవుతున్నాయి అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా చవిచూశాయని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి కార్మికుల సంక్షేమం పట్ల సమగ్రమైన విధానం తీసుకురాలేకపోవడం విచారకరమని అన్నారు. కాలం చెల్లిన పాత ఏజెన్సీలను రద్దుచేసి కార్మికుల 26వేల కనీస వేతనం అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనకై కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ భాషు మియా, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం లక్ష్మీబాయి, ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవిందర్ రెడ్డి, వై ఓమయ్య, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లా దేవేందర్ రెడ్డి, పి సురేష్, తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు చెన్న కెశవులు యండి యకుబ్గోవర్ధన్, ఏ పార్వతి, భోగి ఉపేందర్, సిగ్రా దేవేందర్, రామా రాజేష్ కన్నా, కలకోట్ల రాజు, సక్కుభయి, డి సంధ్య, లావణ్య, ఎ రజిత, భి సతీష్, కాల్యాణి, త్రివేణి, సులోచన, శోభ, శంకర్, మదుసుద నాచారి తదితరులు పాల్గొన్నారు




## వివేకానంద విద్యాలయంలో సైన్స్ దినోత్సవం

**జనోదయ, గంగాధర :** భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం (నేషనల్ సైన్స్ డే)ను నిర్వహిస్తారు. ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న "రామన్ ఎఫెక్ట్"ను కనుగొన్నారు. ఈ గొప్ప ఆవిష్కరణకు గుర్తుగా భారత ప్రభుత్వం 1986లో ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్స వంగా ప్రకటించింది. ఈ సందర్భంగా వివేకానంద విద్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "సైన్స్ అంటే తెలుసుకోవడం, నేర్చుకోవడం. మానవాళి సంక్షేమం కోసం సైన్స్ చేసిన కృషి అపారమైంది. మన దైనందిన జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత ఎంతో గొప్పది" అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనంతరెడ్డి , ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగాలు ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకోవాలని, కొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని ఉపాధ్యాయులు సూచించారు.





## పదవీ విరమణ పొందిన అధికారికి సన్మానం



**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 28:**

సింగరేణి సంస్థలో సుదీర్ఘ కాలం సేవలు అందించి పదవి విరమణ పొందిన సర్వే డిపార్ట్ మెంట్ సూపరెండెంట్ (జిఎం ఆఫీస్) గుబ్బల వెంకటేశ్వరరావు ను ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ఘనంగా సన్మానించారు. శనివారం ఏరియాలోని ఎల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన పదవి విరమణ, వీడ్కోలు సన్మాన సభలో ఏరియా జిఎం తో పాటు, జిఎం కార్యాలయం అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి అనివార్యమన్నారు. పదవి విరమణ పొందిన అధికారి సుదీర్ఘ కాలం సంస్థకు సేవలందించి సంస్థ అభివృద్ధి కి కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, డిజిఎం పర్సనల్ అశోక్, ఏరియా సర్వే ఆఫీసర్ దేశాయ్, జిఎం కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వారెవ్వా...హన్సిక

- సీఎం కప్‌లో స్వర్ణ విజయం
- పెద్దపల్లి కీర్తి పతాకాన్ని ఎగురవేసిన హన్సిక
- ఆర్చరీ పోటీల్లో హన్సిక రావుకు గోల్డ్ మెడల్

**జనోదయ, గోదావరిఖని, ఫిబ్రవరి 28:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి అర్చరీ పోటీలలో పెద్దపల్లి జిల్లా క్రీడాకారిణి రాచమడుగు హన్సిక రావు అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. లక్ష్యాన్ని గురి చేసు కుంటే విజయం తప్పదని నిరూపించిన హన్సిక... యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచింది. ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియంలో ఇటీవల జరిగిన ఈ పోటీల్లో కచ్చితమైన లక్ష్యసాధనతో ప్రత్యర్థులను అధిగమించి రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచి జిల్లా గర్వకారణంగా మారింది. గోదావరిఖనికి చెందిన హన్సిక రావు ప్రస్తుతం బాసర ట్రిపుల్ ఐటీ లో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతూ విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటుతోంది. కష్టపడి సాధన చేస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా రాష్ట్ర స్థాయి విజయాలు సాధ్యమేనని తన విజయంతో నిరూపించింది. హన్సిక సాధించిన స్వర్ణ విజయంపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా అభినందించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శోభారాణి, తల్లిదండ్రులు వనజ, వేణు తదితరులు పాల్గొని హన్సికను అభినందించారు.



# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

### రామగుండం నగర మేయర్ స్వామి




**జనోదయ, గోదావరిఖని, ఫిబ్రవరి 28:**

నాణ్యతతో పనులు సకాలంలో పనులు పూర్తి చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ.100 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పనుల్లో భాగంగా లక్ష్మీ నగర్ లో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రద్దీ దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన మార్చి లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పని పూర్తయ్యేంత వరకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సంధర్భంగా ఆయన వెంట పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ ఇ ఇ పి.వి. రామన్, ఎ ఇ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## మందమర్రి మండలంలో

# ఇసుక ట్రాక్టర్ల బీభత్సం

**భయం గుప్పిట్లో వెంకటాపూర్ గ్రామస్తులు**

**జనోదయ, ఉమ్మడి ఆదిలాబాద్ :**

మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్ (గుడిపల్లి), పొన్నారం గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్ల వేగం స్థానికులను వణికిస్తోంది. జైపూర్ మండలం ముదిగుంట వాగు నుండి నిరంతరాయంగా తరలిస్తున్న ఇసుక అక్రమ రవాణాపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలు గాలికి..**

**నంబర్ ప్లేట్ లేని ఇంజన్లు**

ముదిగుంట వాగు నుంచి పొన్నారం గ్రామానికి ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్ తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ ట్రాక్టర్ ఇంజన్‌కు ఎటువంటి నంబర్ ప్లేట్ లేకపోవడం గమనార్హం. కేవలం ట్రాలీకి మాత్రమే TS 19 T 2020 అనే నంబర్ ఉంది. నిబంధనల ప్రకారం వాహనానికి స్పష్టమైన రిజిస్ట్రేషన్ నంబర్లు ఉండాలి, కానీ ఇలా నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతుండటం వెనుక అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**రాత్రింబవళ్లు అదే వేగం..**

**ప్రాణ సంకటంగా ప్రయాణం**

సదరు ట్రాక్టర్ డ్రైవర్ పగలు, రాత్రి అనే తేడా లేకుండా అత్యంత వేగంగా వాహనాన్ని నడుపుతున్నాడని వెంకటాపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇరుకైన రోడ్లపై పరిమితికి మించిన వేగంతో వెళ్తుండటంతో ఎదురుగా వచ్చే వాహనదారులు, పాదచారులు ప్రాణ భయంతో రోడ్డు పక్కకు పరుగులు తీయాల్సి వస్తోంది.అర్ధరాత్రి వేళల్లో కూడా అతివేగంగా వెళ్తూ గ్రామస్తుల నిద్రకు భంగం కలిగిస్తున్నారు. ఎప్పుడేం జరుగుతుందోనని పిల్లలను బయటకు పంపేందుకు తల్లులు భయపడుతున్నారు.ముదిగుంట నుంచి పొన్నారం వరకు సాగుతున్న ఈ ఇసుక రవాణాలో అక్రమాలు జరుగుతున్నాయని, పైగా అతివేగంతో ప్రాణాల మీదకు తెస్తున్నారని" ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నంబర్ ప్లేట్ లేని ఆ ట్రాక్టర్‌ను సీజ్ చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంకటాపూర్ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.









# క్రీడలతో దేహదారుఢ్యం పెంపు

### - సీఐ పర్స రమేష్ -




**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 28:**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడల ద్వారా దేహదారుఢ్యం పెంపొందుతుందని పట్టణ సీఐ పర్స రమేష్ అన్నారు. పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో ఫాదర్ జోలీ ఫాదర్ చాకో గారి జ్ఞాపకార్థం మందమర్రి, నెన్నెల, బెల్లంపల్లి, కాసిపేట మండలాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వాలీబాల్, ఖోఖో క్రీడా పోటీ లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో విద్యార్థుల శారీరక పుష్టికి మానసికోల్లాసానికి ఉపయోగ పడతాయన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రీడల్లో రాణించడం ద్వార జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ రెక్స్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా ఫారెస్ట్ ఆఫీసర్ ఆర్ నవీన్ కుమార్, పీఈటీలు అమర్, కృష్ణ, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ

♦మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే లక్ష్యం

♦14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిల్లో మావై రస్ (హెచ్‌పీవీ) టీకా

♦1.15 కోట్ల మంది బాలికలను లక్ష్యంగా చేసుకుని.. ఈ వ్యాక్సిన్ టీకాలు



**జైపూర్, ఫిబ్రవరి 28:** రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. శనివారం రాజస్థాన్‌లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా అజ్మీర్‌లో ఆయన ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిల్లో మావైరస్ (హెచ్‌పీవీ) టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రతి ఏడాది14 సంవత్సరాల వయస్సు గల సుమారు 1.15 కోట్ల మంది బాలికలను లక్ష్యంగా చేసుకుని.. ఈ వ్యాక్సిన్ టీకాలు వేయనున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకాను ఉచితంగా వేయనున్నారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే లక్ష్యంతో ఈ వ్యాక్సినేషన్‌ను కేంద్రం దేశవ్యాప్తంగా ప్రారంభించిన విషయం విదితమే.

# ప్రభుత్వంపై తిరగబడండి..

○ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపు

○అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు

○ధ్రువీకరించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్:** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్మిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విమక్తి కల్పించే సందర్భమని అన్నారు.'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలా చేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు.కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనే కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి.

### ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు

మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళ్లల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలులేని విద్యాకమిషన్ ఇదని విమర్శించారు.

# విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

- ●విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి?
- ●టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటు
- ●విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇది
- ●చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..?
- ●కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గం
- ●ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం
- ●మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి
- ●కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం



హైదరాబాద్, ఫిబ్రవరి 28 : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముంది..? అని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు? అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కు లను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు. పాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# మనుషులంతా సమానమే



**జనోదయ : జగదేవపూర్**

జగదేవపూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాహెద్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి హెడ్ కానిస్టేబుల్ జనార్దన్, మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాహెద్, మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలను చిన్నచూపు చూడటం, కుల వివక్షత ప్రదర్శించడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. గ్రామంలో ఉన్న ప్రతి వ్యక్తి సమాన హక్కులతో జీవించాలని వారు కోరారు. ఎస్సీ, ఎస్టీలపై వివక్ష చూపినట్లయితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసులు నమోదు అవుతాయని తెలిపారు. భారత రాజ్యాంగం స్పష్టంగా అందరూ సమానమేనని పేర్కొంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పరిపాలన అధికారి బాలింగం, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, కానిస్టేబుళ్లు లింగం, బాలకృష్ణ, గ్రామ పెద్దలు బరిగే చంద్ర య్య, రామయ్య, దాసరి బాలయ్య, భీరయ్య, కనకయ్య, పర్వతాలు, పోచయ్య, కారోబార్ రామచంద్రం పాల్గొన్నారు.



# భగ్గుమన్న పశ్చిమాసియా

## ➤ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికా భీకర దాడులు



ప్రపంచం మరో పెను యుద్ధం ముంగిట నిలబడిందా? మధ్య ప్రాచ్యం అగ్నిగుండంగా మారుతోందా? శనివారం తెల్లవారుజామున జరిగిన పరిణామాలు చూస్తుంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇన్నాళ్లూ షాడో వార్ లేదా నిశబ్ద యుద్ధం చేసిన ఇజ్రాయెల్,అమెరికా..ఇప్పుడు నేరుగా ఇరాన్ గడ్డపై విరుచుకుపడ్డాయి.టెహ్రాన్ నగరం బాంబుల మోతతో దద్దరిల్లిపోయింది.

### ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్

### ఇజ్రాయెల్ మీద క్షిపణులు, డ్రోన్లతో అటాక్

### పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం

### ఇరాన్ రక్షణ మంత్రి హతం..ముదురుతున్న యుద్ధం

**మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. అమెరికా బలగాల మోహరింపుతో కొన్ని రోజులుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న పశ్చిమాసియా ఈ రోజు ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్ లక్ష్యంగా అమెరికా తోడుగా ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేసింది. తమ సైనిక చర్యను 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' గా అమెరికా రక్షణశాఖ కార్యాలయం 'పెంటగాన్' పేర్కొంది.ఇక ఇజ్రాయెల్ దాడులను 'ఆపరేషన్ రోరింగ్ లయన్'గా ప్రధాని నెతన్యాహు అభివర్ణించారు. అయితే ఈ దాడులు జరిగిన వెంటనే ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీ స్థాయిలో ప్రతీకార దాడులకు దిగడంతో ప్రాంతమంతా యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలతో ఇజ్రాయెల్‌లో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.ఇరాన్ తాజా దాడులకు నేపథ్యం చూస్తే.. కొద్ది గంటల ముందే ఇజ్రాయెల్ - అమెరికా కలిసి ఇరాన్‌పై వైమానిక దాడులు చేశాయి. టెహ్రాన్‌లోని కీలక ప్రాంతాలు, ఇరాన్ సుప్రీం లీడర్ కార్యాలయాల సమీపం, అధ్యక్ష భవనం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయని సమాచారం.**

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. అమెరికా బలగాల మోహరింపుతో కొన్ని రోజులుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న పశ్చిమాసియా ఈ రోజు ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్ లక్ష్యంగా అమెరికా తోడుగా ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేసింది. తమ సైనిక చర్యను 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' గా అమెరికా రక్షణశాఖ కార్యాలయం 'పెంటగాన్' పేర్కొంది.ఇక ఇజ్రాయెల్ దాడులను 'ఆపరేషన్ రోరింగ్ లయన్'గా ప్రధాని నెతన్యాహు అభివర్ణించారు. అయితే ఈ దాడులు జరిగిన వెంటనే ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీ స్థాయిలో ప్రతీకార దాడులకు దిగడంతో ప్రాంతమంతా యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలతో ఇజ్రాయెల్‌లో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.ఇరాన్ తాజా దాడులకు నేపథ్యం చూస్తే.. కొద్ది గంటల ముందే ఇజ్రాయెల్ - అమెరికా కలిసి ఇరాన్‌పై వైమానిక దాడులు చేశాయి. టెహ్రాన్‌లోని కీలక ప్రాంతాలు, ఇరాన్ సుప్రీం లీడర్ కార్యాలయాల సమీపం, అధ్యక్ష భవనం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయని సమాచారం. ఈ దాడుల తర్వాతే ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమపై జరిగిన దాడులకు ప్రతీకారంగా డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్‌పై తొలి దశ దాడిని ప్రారంభించామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది. ఈ దాడులు ఇక్కడితో ఆగవని, అవసరమైతే మరింత తీవ్రతరం చేస్తామని కూడా హెచ్చరించింది. తాజా పరిణామాలతో ప్రాంతీయ భద్రత పూర్తిగా దెబ్బతింది. ఇజ్రాయెల్ తన గగనతలాన్ని పౌర విమానా లకు మూసివేసింది. అదే విధంగా ఇరాన్, ఇరాక్ కూడా తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఇరాన్‌లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోవడంతో సమాచార మార్పిడి కష్టతరంగా మారింది. ఈ యుద్ధ వాతావరణం ఇంకా ఎంతవరకు విస్తరిస్తుందన్నది, ఇరాన్ తదుపరి చర్యలు ఎలా ఉంటాయన్నదానిపై ఆధారపడి ఉంటుందని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ఇరాన్ రక్షణ మంత్రి హతం..ముదురుతున్న యుద్ధం..!**

ప్రపంచం మరో పెను యుద్ధం ముంగిట నిలబడిందా? మధ్య ప్రాచ్యం అగ్నిగుండంగా మారుతోందా? శనివారం తెల్లవారుజామున జరిగిన పరిణామాలు చూస్తుంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇన్నాళ్లూ షాడో వార్ లేదా నిశబ్ధ యుద్ధం చేసిన ఇజ్రాయెల్,అమెరికా..ఇప్పుడు నేరుగా ఇరాన్ గడ్డపై విరుచుకుపడ్డాయి.టెహ్రాన్ నగరం బాంబుల మోతతో దద్దరిల్లిపోయింది. ఆకాశమంతా దట్టమైన పొగ కమ్మేసింది.అయితే,ఈ దాడుల కంటే సంచలనమైన వార్త మరొకటి ఇప్పుడు ప్రపంచాన్ని కుదిపేస్తోంది. ఇరాన్ రక్షణ మంత్రి అంతం? స్థానిక ఇరాన్ మీడియా కథనాల ప్రకారం.. అమెరికా,ఇజ్రాయెల్ జరిపిన మొదటి విడత వైమానిక దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి, మేజర్ జనరల్ అమీర్ హతామీ మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. 1966లో జన్మించిన హతామీ,కేవలం 14 ఏళ్ల వయసులోనే వాలంటీర్‌గా సైన్యంలో చేరి, ఇరాన్-ఇరాక్ యుద్ధంలో పాల్గొన్న సుదీర్ఘ అనుభవం ఉన్న యోధుడు. 2025 జూన్‌లోనే ఆయనను అగ్రనేత అలీ ఖమేనీ ఆర్మీ కమాండర్-ఇన్-చీఫ్‌గా నియమించారు. అయితే,ఆయన మరణవార్తను ఇరాన్ ప్రభుత్వం గానీ,ఇజ్రాయెల్ సైన్యం గానీ అధికారికంగా ధృవీకరించలేదు. ఇజ్రాయెల్ దాడుల ప్రారంభమైన కాసేపటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా రంగంలోకి దిగారు.ఇరాన్‌పై అమెరికా "మేజర్ కాంబాట్ ఆపరే షన్స్"ప్రారంభించిందని ఆయన స్వయంగా ప్రకటించడం సంచలనం సృష్టించింది."అమెరికా ప్రజలను రక్షించుకోవడమే మా లక్ష్యం. ఇరాన్ క్షిపణి వ్యవస్థను,నౌకాదళ సామర్థ్యాన్ని తుత్తునియలు చేస్తాం" అని ట్రంప్ హెచ్చరించారు. ఇటు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ కూడా స్పందిస్తూ..తమ దేశానికి పొంచి ఉన్న ముప్పును తొలగించడానికే ఈ ముందస్తు దాడులు చేశామని స్పష్టం చేశారు .అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ మిన్నకుండిపోలేదు.దాడులు జరిగిన కొద్ది గంటల్లోనే ఇరాన్ నుంచి 50 నుంచి 70 బాలిస్టిక్ క్షిపణులు ఇజ్రాయెల్‌పైకి దూసుకొచ్చాయి.దీంతో ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌లో ఎమర్జెన్సీ అలర్ట్ ప్రకటించారు.సైరన్ల మోతతో ప్రజలు ప్రాణభయంతో షెల్టర్లలోకి పరుగులు తీశారు.ఇరుపక్షాల మధ్య భీకర దాడులు కొనసాగుతుండటంతో అసలు ఎంతమంది మరణించారు?ఎంత ఆస్తి నష్టం జరిగింది? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

## అంతుచిక్కని ఖమేనీ ఆచూకీ!

**సజీవంగా ఉన్నారంటూ ఇరాన్ మంత్రి వెల్లడి**

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా అలీ ఖమేనీ సజీవంగానే ఉన్నారా? పశ్చిమాసియాలో పూర్తి స్థాయిలో ఘర్షణలు ప్రారంభమైన నేపథ్యంలో ఖమేనీ ఆచూకీ తెలియరానప్పటికీ తనకు తెలిసినంత వరకు ఆయన జీవించే ఉన్నారని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి బీబీసీ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన తర్వాత ఖమేనీకి సంబంధించి ఎటువంటి వివరాలు బయటకు రాలేదు.అయితే ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సజీవంగా ఉన్నారని అరఘ్చి చెప్పారు. ఇదిలా ఉంటే త్వరలో ఖమేనీ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని అల్ ఆలమ్ టీవీ ప్రకటించింది. ఇరాన్‌లో అమెరికా, ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల లక్ష్యం, ట్రంప్, నెతన్యాహు చేస్తున్న ప్రసంగాలు ఇరాన్‌లో నాయకత్వాన్ని తుడిచిపెట్టి విప్లవానికి మార్గాన్ని సుగమం చేసే విధంగా ఉన్నాయి. నాయకత్వ మార్పే తమ లక్ష్యమని ఈ ఇద్దరు నాయకులు బహిరంగంగా చెప్పనప్పటికీ ఖమేనీ, అధ్యక్షుడి కార్యాలయాలే లక్ష్యంగా జరిగిన ఏడు క్షిపణి దాడులు వారి ఉద్దేశాన్ని స్పష్టంగా సూచిస్తున్నాయి.ఖమేనీ ఆచూకీపై ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన వెలువడలేదు. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైన సమయంలో ఖమేనీ టెహ్రాన్‌లో లేరని, ఆయనను ఓ సురక్షిత ప్రదేశానికి తరలించారని ఇరానియన్ ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. అమెరికాతో జరిపిన అధికారిక చర్చలు విఫలమైన తర్వాత దాడులు జరుగుతాయని ఇరాన్‌కు సమాచారం ముందుగానే అందిందా? అన్న ప్రశ్నలు కూడా ఉదయిస్తున్నాయి. అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ నివాసంపై దాడి జరిగినప్పటికీ మరణాలపై అధికారికంగా ఎటువంటి ధ్రువీకరణ లేదు. అంతేగాక ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ ప్రధాన కార్యాలయంపై కూడా దాడి జరిగింది.

